**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.04-01-2018.**

# <u>హత్య యత్నం కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2015వ సంవత్సరంలో **క్రైం.నెం.301/2015 సెక్షన్ 307 ఐ.పి.సి** కేసులో నిందితుడైన ఏసుపోగు డానియేలు (37)కు ఈ రోజు అనగా ది.04.01.2018న 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి గారు నిందితునకు 7 సం॥ జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ, భవానిపురంకు చెందిన యరమాల కృష్ణ వేణి (40) భవానిపురం, బ్యాంక్ సెంటర్‌లో టిఫిన్ బండి పెట్టుకొని జీవిస్తుండగా తన తమ్ముడి ద్వారా పరిచయం అయిన ఏసుపోగు డానియేలు (37) తన అవసరాల నిమిత్తం ఫిర్యాది దగ్గర రూ.15,000 అప్పుగా తీసుకున్నాడు. సదరు నగదు విషయమై ఫిర్యాది డానియేలుని ఎన్నిసార్లు అడిగిని ఇవ్వకుండా ఫిర్యాదిని ఇబ్బంది పెడుతుండగా ది.27.06.2015వ తేదిన రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో ఫిర్యాది పని మీద ఆటోలో కె.ఆర్ మార్కెట్‌కు వెళ్ళుతుండగా మార్గంమధ్యలో నిందితుడు అయిన డానియేలు ఫిర్యాదిని ఆపి నాకు ఇబ్రహీంపట్నంలో ఒక వ్యక్తి డబ్బులు ఇవ్వాలి అతను డబ్బులు ఇస్తాను అన్నాడు కావున ఫిర్యాదిని తన వెంట రమ్మనగా, అది నిజమేనని నమ్మి ఫిర్యాది అదే ఆటోలో డానియేలుతోపాటు వెళ్ళుతుండగా మార్గం మధ్యలో నల్లగుంట గ్రామం, జి.ఎమ్.సి ట్రాన్స్‌పోర్టు ఆఫీసు ఎదురుగా వచ్చు సరికి డానియేలు పథకం ప్రకారం ఆమేను చంపాలనే ఉద్దేశ్యంతో ముందుగా తనతో తెచ్చుకున్న బ్లేడుతో యరమాల కృష్ణ వేణిని గొంతు క్రింద బాగములో కోసి ఆటోలోంచి దూకి పారిపోయినాడు. ఈ క్రమంలో బాధితురాలు ప్రభుత్వ హాస్పటల్‌లో చికిత్సపొందుతూ ఇచ్చిన స్టేట్‌మేంట్ మేరకు భవానిపురం ఎస్.ఐ శ్రీ చింతా రామకృష్ణుడు గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన ఏసుపోగు డానియేలు (37) పై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యుటర్ ప్రాసిక్యుషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 10 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీమతి బబిత గారు ఈ రోజు అనగా ది.04.01.2018న నిందితునకు 7 సం॥ జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---